ninadam.in


తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఫిబ్రవరి 28, 2026 | సంపుటి - 22 | సంచిక 153 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## 7.8శాతం వృద్ధి

- దేశ ఆర్థిక వ్యవస్థలో మార్పు
- గతేడాది 7.4శాతం కన్నా మెరుగు

2

**న్యూఢిల్లీ, నినాదం:** 2025`26 అక్టోబర్`డిసెంబర్ త్రైమాసికంలో దేశ ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధి రేటు నమోదు చేసింది. గతేడాది 7.4శాతం కన్నా పెరిగినట్లు కేంద్రం శుక్రవారం తెలిపింది. నూతన జిఎస్‌టి సిరీస్ ప్రకారం ఆర్థిక అంచనాల కోసం 2022`23ని బేసిక్ ఇయర్‌గా తీసుకున్నట్లు తెలిపింది. గతంలో ఇది 2011`12గా ఉండేది.



## ఢిల్లీ లిక్కర్ కేసు

# కొట్టివేత

### కేజ్రీవాల్, సిసోడియా, కవితకు బిగ్ రిలీఫ్



### అభియోగాలే తప్ప ఆధారాలేవీ

### కేసును కొట్టివేస్తూ సిబిఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు

- ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు
- హైకోర్టులో సవాల్ చేస్తామని సిబిఐ వెల్లడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి27(నినాదం):**

ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది.

### ఆమ్ ఆద్మీని దెబ్బతీసే కుట్ర

### ఢిల్లీలో మళ్లీ ఎన్నికలు జరపాలి

- మోడీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా
- మీడియాతో అరవింద్ కేజ్రీవాల్
- కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్
- నేను నిర్దోషినని కోర్టు నిరూపించింది
- నన్ను దొంగగా చిత్రీకరించారు..
- కోర్టు తీర్పుతో ఉద్వేగానికి లోనైన కేజ్రీవాల్

సౌత్ గ్రూప్ అంటూ పేర్కొనడాన్ని తప్పుపట్టిన కోర్టు

ప్రాంతాల వారీగా నేరాన్ని నిర్ధారించలేమని వ్యాఖ్య

2 6 వివరాలు

### న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

- కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఆనాడే చెప్పా
- అండగా నిలిచి వారందరికీ కృతజ్ఞతలు
- ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం
- బిఆర్ఎస్ ఓటమి స్వయంకృతాపరాధమే
- లిక్కర్ కేసుతో ఓటమి అన్నది బోగస్
- కెటిఆర్ ట్వీట్‌పై మండిపడ్డ కవిత



## మా పెళ్లి విందుకు రండి

### మోడీ అమిత్‌షాలను ఆహ్వానించిన విరోషా జంట

2

**న్యూఢిల్లీ, నినాదం:** గురువారం పెళ్లి చేసుకున్న హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న రిసిప్షన్ ఏర్పాట్లలో ఉన్నారు. గురువారం ఉదయం 10.10 గంటలకు మూడు ముళ్ల బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు.



## ఎపి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

### నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడి

2

**అమరావతి, నినాదం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయి ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనుంది.



## తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

### బకాయిల కోసం రూ.745 కోట్లు విడుదల

2

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు.

### ఉపాధ్యాయులకు ఆటోమేటిక్

## పదోన్నతులు ఉండకూడదు

- త్రి భాషా విధానం అమలు చేయాలి
- బోధన మాధ్యమంగా ఇంగ్లీష్ ఉండాలి
- విద్యార్థి కేంద్రంగా విద్యా విధానం ఉండాలి
- EAPCET రద్దు చేయాలి
- తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సులు




**హైదరాబాద్, నినాదం:**

ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ పదోన్నతులు ఉండకూడదని తెలంగాణ విద్యా కమిషన్ అభిప్రాయపడింది.. వారి పని తీరు ఆధారంగానే ప్రమోషన్లు ఉండాలని సూచించింది. తెలంగాణ విద్యా కమిషన్ తన నివేదికను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి సమర్పించింది. విద్యా విధానం పూర్తిగా విద్యార్థి కేంద్రంగా ఉండాలని కమిషన్ సిఫార్సు చేసింది. కమిషన్ నివేదికలోని ముఖ్యాంశాలు...

ఉపాధ్యాయుల పని తీరును ప్రతి అయిదేళ్లకోసరి అంచనా వేయాలి. దాని ఆధారంగా ఆ ఉపాధ్యాయునికి ఒక నివేదిక అందజేయాలి.

▸▸ 2లో..

## అజాగ్రత్తకు బలైన అనూష



- న్యాయం కోసం ఘోష
- నెలరోజులైనా స్పందించని యంత్రాంగం
- ప్రమాదంగా మలిచిన పోలీసులు..?
- తోడైన పొలిటికల్ పలుకుబడి
- యజమానిని కేసు నుండి తప్పించే యత్నాలు ?

### ట్రాక్టర్ కిందపడి గిరిజన బాలిక మృతి

**వికారాబాద్, ఫిబ్రవరి 27 (నినాదం):**

ప్రజాస్వామ్య వ్యవస్థలో సమానత్వం రాజ్యాంగ హామీ అయినప్పటికీ, సామాజిక వాస్తవాల్లో మాత్రం కుల వివక్ష ఇంకా కొనసాగుతోంది. ముఖ్యంగా పేదలు, గిరిజనులు బాధితులైనప్పుడు అధికార యంత్రాంగం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం ముబారక్‌పూర్ గ్రామంలో జరిగిన గిరిజన బాలిక అనూష (14) మృతి ఘటన ఇందుకు నిదర్శనం. నెలరోజులు గడిచినా ఇప్పటికీ అధికార యంత్రాంగం స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

**పని పేరుతో బాలిక ప్రాణాలు బలి**

పెద్దెముల్ మండలం చైతన్యనగర్‌కు చెందిన చెంచు గిరిజన దంపతులు మాదాసు లక్ష్మి, కిష్టయ్య ఉపాధి కోసం కుటుంబంతో కలిసి ముబారక్‌పూర్‌కు వలస వెళ్లారు. అక్కడ భూయజమాని, మాజీ సర్పంచ్, ప్రస్తుత టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంతమొల్ల దయాకర్ రెడ్డి వద్ద పనికి చేరారు. వారి పెద్ద కుమార్తె అనూషను కూడా పనులకు వినియోగించారు. జనవరి 28న టమాటా తోటకు ట్రాక్టర్‌లో వెళ్తుండగా డ్రైవర్ అజాగ్రత్తతో ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాలీ టైర్ తలపైకి ఎక్కడంతో అనూష అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన వివరాలు బయటకు రాకుండా ఉండేందుకు అక్కడ పనిచేసిన గంగమ్మ, మమత, ఎల్లయ్యలను యజమాని బంధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గంగమ్మ తప్పించుకుని బయటకు రావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

▸▸ 2లో..

## లొంగిపోయిన మావోయిస్టులకు అండ

- రివార్డులు త్వరగా అందచేస్తాం
- లొంగిన నేతలతో సిఎం రేవంత్ భేటీ



**హైదారాబాద్,నినాదం:** మావోయిస్టుల అగ్రనేతలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ క్రమంలో మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని పలకరించారాయన. మావోయిస్టుల పునరావాసంపై హామీఇచ్చారు. లొంగిపోయిన మావో నేతలపై ఉన్న రివార్డును వెంటనే అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అనుమతిస్తే జైల్లో ఉన్న మావోయిస్టులను కలుస్తామని మావోయిస్టు నేతలు పేర్కొన్నారు. అలాగే , లొంగిపోయిన మావోయిస్టుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోవ టానికి చొరవ చూపిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కి మావోయిస్ట్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. మావోయిస్టుల లొంగుబాటుపై తెలంగాణ అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలిపారు.

## సీఐ తీరుపై 7 రోజుల్లో నివేదిక ఇవ్వాలి

- రామగుండం సీపీకి బిసీ కమిషన్ ఆదేశాలు
- ఇంద్రసేనారెడ్డిపై బీజేపీ నేత సంజీవ్ ఫిర్యాధు
- స్పందించిన నేషనల్ బీసీ కమిషన్



'ఖని' వన్ టౌన్ ఇన్స్ పెక్టర్ ఇంద్రసేనారెడ్డి



బీజేపీ నేత సంజీవ్

**గోదావరిఖని,ఫిబ్రవరి27(నినాదం):**

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్ పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పై వస్తున్న ఆరోపణల ప్రవాహం ఉన్నతాధికారులకు తలనొప్పిగా మారు తోంది. న్యాయవాదితో ఏర్పడ్డ వివాదం నేపధ్యంలో బార్ సభ్యులు ఐజీ,డిజీపీ,హైకోర్టుకు ఫిర్యాధుచేసారు. సదరు ఇన్స్ పెక్టర్ పై చర్యలు తీసుకునేవరకు తాము విధులు సైతం నిర్వహించబోమని న్యాయసేవలకు బంద్ ప్రకటించారు.నేటికీ వారి ఉద్యమం కొనసాగుతోంది. ఈ తంతు ముగియకముందే అదే అధికారికి చెందిన మరో తాజా ఆరోపణ రామగుండం సీపీకి తలనొప్పిగా మారింది.తనను అసభ్యపదజాలంతో దూషించారని స్థానిక బీజేపీ నేత కొండపర్తి సంజీవ్ సదరు ఇన్స్ పెక్టర్ పై గతంలో నేషనల్ బీసీ కమిషన్ కు ఫిర్యాధు చేసారు. ఈ మేరకు వారం రోజుల్లోగా ఘటనపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ సుజీత్ కుమార్ సీపీ అంబర్ కిషోర్ ఝా కు ఉత్తర్వులు జారీచేసారు.అది నిర్ణీత సమయంలో జరగకుంటే ఆర్టికల్ 338బి భారత రాజ్యాంగం ప్రకారం బీసీ కమిషన్ సివిల్ కోర్టు అధికారాన్ని వాడుతుందని ఆయన సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### అగ్రిటెక్ ద్వారా

## వ్యవసాయాభివృద్ధి

- సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం
- డిమాండ్ ఉన్న పంటలపై రైతులకు అవగాహన
- ఉద్యానపంటలతో రాయలసీమకు ఆదాయాభివృద్ధి
- గత ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయరంగం నష్టం
- వ్యవసాయ బడ్జెట్‌పై చర్చలో సిఎం చంద్రబాబు

2



**అమరావతి,ఫిబ్రవరి27(నినాదం):**

జగన్ హయాంలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవర ఆరోపణలు చేశారు. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో ఏపీకి పదిశాతం వాటా ఉందని ప్రస్తావించారు. శుక్రవారం వ్యవసాయ రంగం బడ్జెట్‌పై అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

- పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం
- రాష్ట్రంలో అరాచక పాలన
- మాజీ మంత్రి కెటిఆర్




2

## అఫ్గాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం

- బహిరంగ యుద్ధం మొదలు పెట్టామన్న ఖవాజా
- మధ్యవర్తిత్వానికి సిద్ధమని ప్రకటించిన ఇరాన్

**ఇస్లామాబాద్, నినాదం:** పాకిస్థాన్` అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పాక్ కీలక ప్రకటన చేసింది. అఫ్గాన్ పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు తెలిపింది.

## 7.8శాతం వృద్ధి

సిరీస్ ప్రకారం ప్రస్తుత సంవత్సరంలో స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) 7.6శాతంగా అంచనా వేసినట్లు గణాంకాల మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ తెలిపింది. గతేడాది జనవరిలో అంచనా విడుదలైన అంచనాల ప్రకారం.. ఇది 7.4శాతంగా ఉంది. 2025`26 జులై`సెప్టెంబర్ కాలానికి వృద్ధి రేటును 8.2శాతం నుండి 8.4శాతానికి పెంచారు. అయితే మొదటి త్రైమాసికంలో వృద్ధి రేటును 7.8శాతం నుండి 7.6శాతానికి తగ్గించారు.

## మా పెళ్లి విందుకు రండి

ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్‌లో వీరి పెళ్లి జరిగింది. ఉదయం తెలుగు సంప్రదాయం ప్రకారం.. సాయంత్రం కొడవ సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిగింది. ఈ పెళ్లికి అతి కొద్ది మంది బంధుమిత్రులను మాత్రమే ఆహ్వానించారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో చాలా గ్రాండ్‌గా రిసెప్షన్ నిర్వహించనున్నారు. రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. విజయ్, రష్మికలు శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రిసెప్షన్‌కు రావాలని ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం అందించారు. అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిశారు. పెళ్లి రిసెప్షన్‌కు రావాలని అహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్విటేషన్‌తో పాటు వినాయకుడి విగ్రహాన్ని కూడా ఆయనకు అందించారు. విజయ్, రష్మికల జంట ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## ఎపి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

**అమరావతి, నినాదం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయి ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనుంది. ఆయన స్థానంలో సాయి ప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఇప్పటికే అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం ఉదయం ఆయన ఏపీ సచివాలయంలో నూతన సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ ఏపీ క్యాడర్‌కు చెందిన జి.సాయి ప్రసాద్ ఎంటెక్ పూర్తిచేశారు. 1991 ఐఏఎస్‌కు ఎంపికై 1992 నుంచి 1993 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్ అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. అనంతరం 1993 నుంచి 1995 వరకు పాడేరు అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. 1995 నుంచి 1997 వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. 1997 నుంచి 1998 వరకు కడప జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. 2000 నుంచి 2003 వరకూ కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. 2010 నుంచి 2011 వరకు ఏపీ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా విధులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి 2025 జనవరి వరకు జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న సాయి ప్రసాద్ శనివారం నూతన సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విషయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు రూ.745 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత పెండింగ్ బిల్లులను విడతల వారీగా క్లియర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన రూ.745 కోట్లతో ఉద్యోగులకు పెద్ద ఊరట లభించినట్లయింది. కేవలం ఉద్యోగులకే కాకుండా, గ్రామాల్లో అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వం అదనంగా రూ389 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ నిధుల విడుదల ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం కావడంతో పాటు, ఎంతోమంది ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని అంటున్నారు.

## అఫ్గాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం

ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స' వేదికగా పోస్టు పెట్టారు. 'మా సహనం నశించింది. ఇప్పుడు మాకు.. మీకు మధ్య బహిరంగ యుద్ధమే' అని అఫగానిస్థాన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. గురువారం రాత్రి అఫ్గాన్ దాడులకు బదులుగా పాక్ వైమానిక దాడులు ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ గజబ్ లిల్ హక'గా పేర్కొంది. కాబుల్‌లో మూడుసార్లు పేలుడు శబ్దాలు వినిపించాయని తాలిబన్ అధికారులు పేర్కొన్నారు. కాబుల్, కాందహార్, పక్తియా ప్రావిన్స్‌లలో వైమానిక దాడులు జరిగాయని అఫ్గాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా తెలిపారు. అయితే, ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని వెల్లడించారు. పాక్‌పై చేపట్టిన దాడుల్లో 55 మంది ఆ దేశ సైనికులు చనిపోయారని అఫ్గాన్ ప్రకటించింది. అయితే, ఇస్లామాబాద్ దీన్ని తోసిపుచ్చింది. ఘర్షణల్లో ఇద్దరు పాక్ సైనికులు మరణించారని, మరో ముగ్గురు గాయపడ్డారని పేర్కొంది. ఇస్లామాబాద్ సైనికుల నిర్బంధంపై అఫ్గాన్ చేసిన ప్రకటనను పాక్ ప్రభుత్వ ప్రతినిధి మోషరఫ్ అలీ జైదీ ఖండించారు. అఫ్గాన్ సైనికులే 133 మంది మరణించారని.. 200 మందికి పైగా గాయపడ్డారన్నారు. తొమ్మిది మంది సైనికులను నిర్బంధించినట్లు తెలిపారు. ఇటీవల తమపై జరిగిన వైమానిక దాడులకు ప్రతీకారంగా పాక్‌పై అఫ్గాన్ విరుచుకుపడింది. ఇది ఇరుదేశాల మధ్య తాజా ఉద్రిక్తతలకు దారితీసింది. కాబుల్, పక్తియా, కాందహార్‌లోని పలు నగరాలపై వైమానిక దాడులు చేపట్టింది. రెండు దేశాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో 'సూసైడ్ స్క్వాడ' అంటూ అఫ్గాన్ వీడియా విడుదల చేసిన చిత్రం ఆందోళన కలిగిస్తోంది. బక్తర్ న్యూస్ ఏజెన్సీ ఈ చిత్రాన్ని షేర్ చేసింది. వారంతా సూసైడ్ బాంబర్ల బెటాలియన్ అని భద్రతా వర్గాలను ఉటంకిస్తూ పేర్కొంది. వారంతా పేలుడు పదార్థాలు అమర్చిన దుస్తులు, కారు బాంబులతో ప్రధాన ప్రాంతాలను టార్గెట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించింది. మరోవైపు, పక్తియా, పక్తికా, ఖోస్ట్ వంటి సరిహద్దు ప్రావిన్సుల్లో పాక్ దాడులను ఎదుర్కొంటున్నామని తాలిబన్ ప్రతినిధి వెల్లడించారు. గురువారం పాక్ సైనిక స్థావరాలపై అఫ్గానిస్థాన్ దాడులు చేయడంతో తాజా ఘర్షణలు చెలరేగాయి. తాము చేసింది ప్రతీకార దాడులేనని తాలిబన్లు ప్రకటించుకున్నారు. ఆ వెంటనే పాక్ యుద్ధాన్ని ప్రకటించింది. దీంతో రెండువైపులా భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఇక రెండు దేశాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ముందుకొచ్చింది. పాకిస్థాన్ దాడులతో అఫ్గాన్ ప్రజలు వణికిపోయారు. 'భూకంపం వచ్చిందేమోనని మేమంతా అనుకున్నాం. ఎందుకంటే కొన్నిరోజుల క్రితం కాబుల్‌లో భూకంపం వచ్చింది. తర్వాత అవి దాడులని అర్థమైంది' అని కాబుల్ నివాసి ఒకరు వెల్లడించారు.

## బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం

**జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్, మంత్రి పొన్నం**

హైదరాబాద్ : దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీజీఎస‌ఆర్టీసీ వైస్ చైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు.సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యం లోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు.

# అజాగ్రత్తకు బలైన అనూష




### ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం

బాధిత కుటుంబం అంబేద్కర్ ప్రజా సంఘం సహకారంతో ఎస్సీ, ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్‌లను ఆశ్రయించి ఫిబ్రవరి 9న ఫిర్యాదు చేసింది. అనంతరం దయాకర్ రెడ్డి బాధితులను బెదిరించి, తనపై ఆరోపణలు తప్పని మీడియా ముందు చెప్పించినట్లు సమాచారం. గ్రామస్తులపై జరిమానాలు విధించి ఒత్తిడి తీసుకొచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి.

### బాల కార్మిక చట్టాన్ని విస్మరించిన బాధ్యులు

బాలిక 14 సంవత్సరాలేనని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నప్పటికీ, బాల కార్మిక చట్టం కింద కేసు నమోదు చేయలేదు. సాధారణ ప్రమాదంగా మాత్రమే కేసు నమోదు చేయడం పోలీసుల నిర్లక్ష్యాన్ని చూపుతోంది. బాధితులు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదు.

### స్పందించని అధికారులు, భరోసా కరువైన కుటుంబం

ఘటన జరిగి నెలరోజులు గడిచినా తహసిల్దార్ నుంచి కలెక్టర్ వరకు ఏ ఒక్క అధికారి కూడా గ్రామాన్ని సందర్శించలేదు. ఐటిడిఏ అధికారులు కూడా స్పందించలేదు. ఉపాధి అవకాశాలు లేక వలస వెళ్లాల్సి రావడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుందని స్థానికులు అంటున్నారు. గిరిజన కుటుంబాలకు భరోసా కల్పించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### పొలిటికల్ పవర్‌తో కేసు నీరుగార్చే ప్రయత్నాలు

దయాకర్ రెడ్డి తన రాజకీయ, ఆర్థిక పలుకుబడిని ఉపయోగించి కేసును ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితులను బెదిరిస్తూ రాజీకి ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. కుమార్తెను కోల్పోయిన కుటుంబం న్యాయం కోసం తలుపుతడుతున్నా, ఇప్పటివరకు సరైన స్పందన లభించలేదు.

### న్యాయం జరిగే వరకూ పోరాటం

**అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం**



ఈ ఘటన సమాజానికి సిగ్గుచేటు. బాలిక మరణానికి బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, బాలల హక్కుల చట్టాల కింద చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుంది.

## అమెరికా వీసా పాలసీల్లో గందరగోళం

**45శాతం తగ్గిన విద్యార్థుల సంఖ్య**

**ఇండియన్ మేనేజ్‌మెంట్ కోరసులకు పెరిగిన డిమాండ్**

న్యూఢిల్లీ : ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లాలనేది ఒకప్పుడు ఎంతోమంది భారతీయ విద్యార్థుల కల. కానీ.. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అమెరికాలో వీసాలపై నెలకొన్న అనిశ్చితి, ట్రంప్ పరిపాలనలో తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికాకు వెళ్లి చదువుకోవాలనే భారతీయ విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లాయి. గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన శ్వేతపత్రంలోని అంశాలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. అమెరికా యూనివర్సిటీల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య ఆగస్ట్ 2025 నాటికి 45 శాతం తగ్గిందని శ్వేతపత్రంలో స్పష్టం చేసింది. అయితే.. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. ఇండియన్ గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్‌కు దరఖాస్తుల సంఖ్య అంతర్జాతీయంగా 25 శాతం పెరగడం విశేషం. వీసా పాలసీల్లో నెలకొన్న సమస్యలు, గందరగోళం కారణంగా.. ఉత్తర అమెరికా స్టడీ కారిడార్ ఆధిపత్యం దారుణంగా పడిపోయింది. ఈ పరిణామం.. ఆసియా దేశాలకు, ఐరోపా దేశాలకు అనుకూలంగా మారింది. అంతర్జాతీయంగా ఆసియా, ఐరోపా దేశాల్లో విదేశీ విద్యార్థుల దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

# ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ పదోన్నతులు ఉండకూడదు

పని తీరు మెరుగుపర్చుకోవడానికి అతనికి రెండేళ్లు సమయం ఇవ్వాలి. అప్పటికీ పని తీరు మెరుగుపడకపోతే అతనిని సర్వీసు నుంచి తొలగించాలి. పని తీరు మెరుగ్గా ఉంటే ప్రమోషన్లు ఇవ్వాలి.. అయితే ఇప్పటికే సర్వీసులో ఉన్న వారికి వీటిని వర్తింపచేయకూడదు. ఇక నుంచి నియమించే ఉపాధ్యాయులకు వర్తింపజేయాలి. డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యకేషన్ (D.EI.ED)ను రద్దు చేయాలి.. బీఎడ్‌ను పునర్వ్యవస్థీకరించి నర్సరీ నుంచి అయిదో తరగతి వరకు బీఎడ్ (ప్రైమరీ), 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బీఎడ్ (సెకండరీ) ఉంచాలి. ఇందుకు ఎన్‌సీటీఈతో సంప్రదించాలి.. బీఎడ్ విద్యార్థులకు పాఠశాలల్లో 150 రోజుల బోధనాభ్యసం తప్పని సరి చేయాలి..

బోధనా మాధ్యమంగా ఇంగ్లీష్ ఉండాలి.. నర్సరీ నుంచి యూనివర్సిటీల వరకు బోధన మాధ్యమం ఇంగ్లీష్ ఉండాలి. త్రిభాష విధానం ఒకటో తరగతి నుంచే అమలు చేయాలి. తెలుగు/ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ బోధించాలి..

పూర్వ ప్రాథమిక విద్యను (నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ) ప్రాథమిక పాఠశాలల్లో అందజేయాలి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వచ్చిన బలమైన డిమాండ్ ఇది. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, సిబ్బంది నియామకం, వసతుల కల్పన, నాణ్యతా ప్రమాణాల పర్యవేక్షణకు స్కూల్ డిస్ట్రిక్‌లను ఏర్పాటు చేయాలి. పాఠశాలల్లో వంట వండే మహిళలకు వారానికి ఒకసారి చెల్లింపులు చేయాలి.. మధ్యాహ్న భోజన అంచనాలు, ప్రతిపాదనలు, చెల్లింపుల కోసం సమగ్ర సాఫ్ట్‌వేర్ వాడాలి..

IIT-JEE/ NEET కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లను నియంత్రించేందుకు చట్ట సవరణ చేయాలి.. ఫీజులు, మౌలిక సదుపాయాలు, అధ్యాపకులు, పాఠ్య ప్రణాళిక, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, తప్పుదారి పట్టించే ప్రకటనలపై నియంత్రణ అవసరం.. ప్రైవేటు జూనియర్ కళాశాలల నుంచి వేరుగా పోటీ పరీక్షల కోచింగ్‌ను వేరు చేయాలి.

12వ తరగతిలో మాత్రమే బోర్డు ఎగ్జామ్స్ నిర్హించాలి.. EAPCET రద్దు చేసి ఇంజినీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ ప్రవేశాలు 12వ తరగతి మార్కుల ఆధారంగా కేటాయించాలి. ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్ బోర్డులను విలీనం చేయాలి. విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడానికి కనిష్ఠ ఉత్తీర్ణత శాతాన్ని 45 శాతానికి పెంచాలి..

విశ్వ విద్యాలయాల కార్యనిర్వాహక మండలిని పునర్నిర్మించాలి.. దానికి వైస్ ఛాన్సలర్ ఛైర్మన్‌గా ఉండాలి.. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల నియామకం రిటైర్డ్ ఛీఫ్ సెక్రటరీ, యూజీసీ నామిని, ముగ్గురు రిటైర్డ్ వైస్ చాన్సలర్లతో కూడిన సెర్చ్ కమిటీ ద్వారా పారదర్శకంగా జరగాలి.. యూనివర్సిటీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు చేయాలి... విద్యార్థుల నుంచి డిమాండ్ ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలి. లింగ్డో కమిటీ సిఫార్సుల మేరకు విద్యార్థుల ఎన్నికలు నిర్వహించాలి.

మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వ విద్యాలయం తరహాలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయాన్ని బహుళ-విభాగ విశ్వ విద్యాలయంగా అభివృద్ధి చేయాలి.. ప్రతి డిగ్రీ కాలేజీకి అనుబంధంగా 200 మంది అతి పేద విద్యార్థులకు హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి.




# అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధి

పంచసూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. డిమాండ్ ఉన్న పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఉద్యాన పంటల్లో రాయలసీమను ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాయలసీమలో ఉద్యానపంటల దిగుబడుల్ని నాలుగు వందల మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్రిమమేధ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరగకుండా.. చర్యలు చేపట్టామని ప్రకటించారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. ప్రస్తుతం ఉద్యాన పంటల కేంద్రంగా రాయలసీమ ఉంది. రాయలసీమలోని 20 లక్షల హెక్టార్ల ఉద్యానపంటల్ని 40లక్షల హెక్టార్లకు పెంచుతాం. దిగుబడులను వెయ్యి మిలియన్ టన్నులకు పెంచుతాం. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తాం. మౌలిక వసతులకు రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తాం. రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తాం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. అందరికీ ఇళ్లు ఇవ్వాలనేదే ప్రభుత్వ ఆలోచన. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం. ఈ ఏడాది చివరినాటికి 10.6 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం అన్నారు. వైకాపా హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోంది. హౌసింగ్‌లో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ఇళ్ల నిర్మాణాలకు కేంద్రం కూడా నిధులు ఇస్తోంది. ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు వివరాలు సేకరించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం చేస్తాం. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు భద్రత, భరోసా కల్పిస్తాం. 2019కి ముందు కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం కక్షగట్టి ఆపేసింది. గత ప్రభుత్వం ఆపేసిన ఇళ్లనూ త్వరలోనే పూర్తి చేసి ఇస్తాం. 2029లోగా అందరికీ ఇంటి స్థలాలూ, ఇళ్లు ఇస్తామని హామీ ఇస్తున్నా' అని చంద్రబాబు అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించటం ద్వారా పంటలకు మంచి ధర లభిస్తుందని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రతి ఏడాది రూ.13,722కోట్లను వ్యవసాయంలో ఉచిత విద్యుత్‌కు ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతన్నలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో అన్నదాత సుఖీభవం కింద రూ.7వేలు ఇస్తే... కూటమి ప్రభుత్వంలో రూ.14వేలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసా పేరు చెప్పి జగన్ హయాంలో ప్రభుత్వం నుంచి వచ్చే మిగతా ప్రోత్సాహకాలూ కూడా ఆపివేసిందని ఆగ్రహించారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.10వేల కోట్లకు పైగా అన్నదాతలకు ఇచ్చామని చెప్పుకొచ్చారు. రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు తాము చెల్లించామని స్పష్టం చేశారు. రైతన్నలు ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు చేపట్టామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అన్నదాతల ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. కృత్రిమ మేథ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని వివరించారు. కృత్రిమ మేథ అందించే వ్యవసాయ శాస్త్రవేత్తలను రైతుల కోసం నియమిస్తామని తెలిపారు. 8వేలకు పైగా గ్రామాల్లో 15లక్షల మంది రైతన్నలు ప్రకృతి సేద్యం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. 40లక్షల మంది అన్నదాతలను ప్రకృతి సేద్యం వైపు మళ్లించాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 20లక్షల హెక్టార్లనూ.. 40లక్షల హెక్టార్లకు పెంచుతామని వివరించారు. ఉద్యాన పంటల దిగుబడులను 400మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామని తెలిపారు. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. మౌలిక వసతుల కోసం రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తామని, లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బిఆరఎస్ వెనకే

హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆరఎస్ పైనే ఉందని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆరఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆరఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు.

# న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న ఢిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలల పాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.

### బిఆరఎస్ ఓటమి స్వయంకృతాపరాధమే

ఢిల్లీ మద్యం కేసు కారణంగానే బిఆరఎస్ ఓటమి చెందిందని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై జాగ్రుతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. స్వయంకృతంతో ఓడిపోయిన వారు ఇప్పుడు ఈ కేసే కారణమని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మద్యం కేసులో తన తప్పు తేలకుండానే వ్యక్తిత్వ హననం చేశారని తెలంగాణ జాగ్రుతి అధ్యక్షురాలు కవిత అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెల్లడైన తర్వాత ఎక్స్‌లో తన అన్న కేటీఆర్ పెట్టిన పోస్టు చూశానని, నాపై పెట్టిన కేసు వల్లే బీఆరఎస్ ఓడిందనట్లుగా ఆయన పోస్టు చేశారని అన్నారు. బీఆరఎస్ నేతలను నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆరఎస్ ఓటమికి నేను కారణమా? ప్రజలకు ఇళ్లు ఇవ్వకపోవడం బీఆరఎస్ ఓటమికి కారణం. ఉద్యోగాలు ఇవ్వకపోవడం కారణం. అభ్యర్థులను మార్చకుండా దోపిడీదారులకే మళ్లీ టికెట్లు ఇవ్వడం కారణం. అన్నిటి కంటే ముఖ్యంగా మీ అహంకార ధోరణెలి పార్టీ ఓటమికి కారణం అంటూ ఏకి పారేశారు. ఇవాళ కోర్టు తీర్పును మీకు అనుకూలంగా మార్చుకొని మాట్లాడుతున్నారు. బీఆరఎస్ ఓటమిని నా మెడలో వేయాలని చూడటం కరెక్ట్ కాదు. కేటీఆర్.. ఇప్పటికైనా మీరు ప్రజల తీర్పును గౌరవించాలని అన్నారు. నేను కడిగిన ముత్యంలా వస్తానని అన్నారు. అలాగే తీర్పుతో రుజువు అయ్యిందన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్‌చిట్ ఇస్తూ వచ్చిన తీర్పుపై బీఆరఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స' వేదికగా స్పందించారు. 'మద్యం కుంభకోణం పేరుతో ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చారు. ఈ కుంభకోణం కారణంగానే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీఆరఎస్ ఓటమి పాలైంది. ఇవాళ కవితకు అనుకూలంగా వచ్చిన తీర్పుతో న్యాయం జరిగింది. ఇదే విధంగా మా నాయకులపై పెట్టిన ప్రతి కేసు రాజకీయ కక్షలో భాగమే. నిజాలు బయటకు రానంత కాలం కాంగ్రెస్, భాజపా దుష్ప్రచారాలను చూస్తూనే ఉంటాం అని పేర్కొన్నారు.

### ఆమ్ ఆద్మీని దెబ్బతీసే కుట్ర

**న్యూఢిల్లీ, నినాదం:** ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్‌షా కుట్ర పన్నారని, ఇప్పుడు దేశానికి వారు క్షమాపణ చెప్పాలని ఆప్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్ సహా 23 మంది నిందితులకు ప్రత్యేక కోర్టు విముక్తి కల్పించిన అనంతరం ఆయన తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. ఢిల్లీలో మళ్లీ ఎన్నికల జరపాలని మోదీకి సవాలు విసిరారు.'ఏళ్ల తరబడి నేను నిజాయితీని కూడబెట్టుకున్నాను, డబ్బులు కాదు. అవినీతి, అవకతవకలకు పాల్పడలేదు. సీబీఐ, ఈడీ నాపై దాడి చేశాయి. ప్రాథమిక ఆధారాలు లేకుండా అరెస్టు చేశారు. ఇవాళ కోర్టు 600 పేజీల తీర్పులో ఈ కేసులో చిన్న సాక్ష్యం కూడా లేదని తేల్చిచెప్పింది. ఆమ్ ఆద్మీ పార్టీని అంతం చేయడానికి ఇద్దరు వ్యక్తులు... మోదీ, అమిత్‌షా కుట్ర పన్నారు. ఇవాళ ఆ ఇద్దరూ దేశానికి క్షమాపణలు చెప్పాలి' అని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీకి మళ్లీ ఎన్నికలు జరిపాలని, ఇందుకు మోదీ సిద్ధమేనా అని కేజ్రీవాల్ సవాలు విసిరారు. ఎన్నికల్లో 10 సీట్లకు మించి వాళ్లు గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ సహా పార్టీ నేతలు రోడ్‌షో నిర్వహించారు.

### సౌత్ గ్రూప్ అంటూ పేర్కొనడాన్ని తప్పుపట్టిన కోర్టు

ఢిల్లీ లిక్కర్ కేసులో 'సౌత్ గ్రూప' పేరుపై సీబీఐ కోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. లిక్కర్ కేసులో కొంతమంది నిందితులను వారి ప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని 'సౌత్ గ్రూప' అని పిలవడం సరైన పద్ధతి కాదని న్యాయస్థానం హెచ్చరించింది. 'సౌత్ గ్రూప' అనే పదానికి చట్టంలో ఎలాంటి ఆధారం లేదని స్పష్టం చేసింది. నేరం నిరూపించడానికి ప్రాంతం లేదా వారు ఎక్కడి వాళ్లు అన్నది సంబంధం లేదని తేల్చిచెప్పింది. మరి మిగతా నిందితులను 'నార్త్ గ్రూప' అని ఎందుకు పేరు పెట్టలేదని... ఇది ఒకపక్షపాతంగా కనిపిస్తోందని మందలించింది. ప్రాంతం ఆధారంగా ఇలా పిలవడం వల్ల ప్రజల్లో, కోర్టులో కూడా ఒక తప్పుడు భావన కలుగుతుందని సీబీఐ కోర్టు అభిప్రాయపడింది. క్రిమినల్ కేసులు వ్యక్తి చేసిన పనిపై ఆధారపడి ఉండాలని, అతను ఎవరు..?, ఎక్కడి వాళ్లు,? అన్నవిషయంపై కాదని స్పష్టం చేసింది. నిందితుడిని అతని చర్యల ఆధారంగా మాత్రమే విచారించాలని సూచించింది. అతని జాతి, ప్రాంతం, జాతీయత వంటి అంశాలను ఈ కేసులోకి లాగడం తగదని పేర్కొంది. ఇలా చేయడం న్యాయమైన విచారణ హక్కుకు విరుద్ధమని తెలిపింది. అమెరికా కోర్టు ఇచ్చిన ఒక తీర్పును కూడా ఉదాహరణగా సీబీఐ కోర్టు ప్రస్తావించింది. జాతి లేదా జాతీయత ఆధారంగా నిందితులను పిలవడం తప్పని అక్కడ కూడా చెప్పారని న్యాయస్థానం గుర్తు చేసింది. ఇకపై చార్జ్‌షీట్లు తయారు చేసే సమయంలో దర్యాప్తు సంస్థ చాలా జాగ్రత్తగా ఉండాలని సీబీఐ కోర్టు హెచ్చరికలు జారీ చేసింది. నిందితుల గురించి తటస్థంగా, సాక్ష్యాల ఆధారంగా మాత్రమే రాయాలని సూచించింది. ప్రాంతం, గుర్తింపు వంటి అంశాలను ఉపయోగించడం మానుకోవాలని మందలించింది. నిందితుడు చేసిన నేరాన్ని మాత్రమే చూడాలని.. అతను ఎక్కడి వారన్నది కాదని సీబీఐ కోర్టు స్పష్టం చేసింది.



## కరువు ప్రాంతానికి కాళేశ్వరం నీళ్లు తెచ్చిన ఘనత కేసీఆర్‌ది

### మైసంపల్లి గ్రామ పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు



**సిద్దిపేట, ఫిబ్రవరి 27(నినాదం):** నంగునూర్ మండలం మైసంపల్లి గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ దేవాలయ ఉత్సవాలలో పాల్గొన్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని నిర్మించుకోవాలన్న ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరిందన్నారు.. ఒకప్పుడు ఊర్లోకి వస్తే నర్మెట్ట నుండి మాది మాకు గ్రామ పంచాయతీ కావాలని అడిగేవారు. అప్పుడు రోడ్లు కూడా మంచిగ ఉండేవి కాదని ఇప్పుడు మైసంపల్లి గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసుకొని గల్లి గల్లికి సీసీ రోడ్లు, అభివృద్ధి పనులు చేసుకున్నామని చెప్పారు.. ఈ పెద్దమ్మ గుడి కట్టుకుంటాం అని గ్రామ పెద్దలు వస్తే 10 లక్షలు నా వంతుగా ఆనాడు ప్రభుత్వం నుండి మంజూరు చేపించిన , అదే విధంగా గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కోసం రూ.50 లక్షలు అందజేయడం జరిగిందన్నారు.. ఒకప్పుడు మనది కరువు ప్రాంతం నీళ్లు అసలు ఉండకపోవు.కానీ కాళేశ్వరం వల్ల మన ప్రాంతం కి ఒక కల వచ్చింది ఇవాళ రెండు పంటలకు నీళ్లు అందుతున్నాయి అంటే కెసిఆర్ కట్టిన కాళేశ్వరం తోనే సాధ్యం అవుతుంది.. కెసిఆర్ ఆశీస్సులతో నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా ప్రారంభమైంది. నిజంగా నా జన్మ ధన్యమైంది అనిపించింది. మైసంపల్లికి ఎప్పుడూ వచ్చినా బిందెలు అడ్డుపెడుతుండే.. ఇప్పుడు ఎండాకాలంలో కూడా కాలువల్లో నీళ్ళు చూస్తున్నాం. కాళేశ్వరంతో ఒక్క ఎకరాకు నీళ్ళైనా అందుతున్నాయా అని రేవంత్ అంటుండు.. ఆయనను ఏమనాలి? మన మైసంపల్లి లో ఉన్న నీళ్ళని ఏమనాలి. దా మైసం పల్లి కి వచ్చి చూడు రేవంత్ రెడ్డి.. కాళేశ్వరం నీళ్లు పారుతున్నాయి లేద తెలుస్తుంది.. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టుకున్నాం కనకనే 80 వేల ఎకరాల్లో సిద్దిపేటలో పంట పండుతున్నది.. ఆనాడు కరోనా వచ్చినా కెసిఆర్ రైతుబంధు ఆపలేదు. ఇప్పుడు మార్చి వచ్చింది అయినా రైతుబంధు పడ్డ లేదు.. మొత్తం ఐదు పంటల్లో మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టిండు.సగం రుణమాఫీ అయింది. కేసీఆర్ ఉన్నప్పుడు యూరియా మన ఇంటి దగ్గరికి వచ్చేది. ఇప్పుడు యూరియా కావాలంటే లెక్కలేనన్ని తిప్పలు ఉన్నాయి. కెసిఆర్ స్వయంగా రైతు కాబట్టి ఒక్కొక్కటిగా రైతులను ఆదుకున్నడు రెండేళ్లలో సీన్ రివర్స్ అయిపోయింది. కాంగ్రెస్ వచ్చినాక చేప పిల్లలు వేసుడే బంద్ అయిపోయిందన్నారు.

ఏది సక్కగా లేదు.. బతుకమ్మ చీరలు బంద్ అయినయ్, కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. కల్యాణలక్ష్మి బంద్ అయిపోయింది.కేసీఆర్ ఉన్నప్పుడు ఎంత మంచిగా ఉండే.ప్రజలకు అన్ని విషయాలు అర్థమవుతున్నాయని చెప్పారు..అబద్దాలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కూతురు రాజిరెడ్డి , మైసంపల్లి సర్పంచ్ సోమిరెడ్డి నరేష్ రెడ్డి, శనిగరం బాబు, పిల్లి రాజు, తేలు రాజు, మాజీ సర్పంచ్, ఎండి అజిత్ నాయిని రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, ఫిబ్రవరి 27 (నినాదం):** డ్రైనేజీ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.ఓల్డ్ అల్వాల్ భీమ్రావు నగర్ కాలనీలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి.పాత పైపు లైన్ తీసివేసి కొత్తగాపైప్ లైన్ వేయడం జరిగిందని నాణ్యతలో రాజీ పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేఅని అన్నారు. వీలైనంత పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, ఇమ్రాన్ స్థానిక నాయకులు శరన్ గిరి, ప్రశాంత్, కాలనీ వారు లావణ్య ,శోభారాణి, రేణుక, మనోహర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే భేటీ



**అల్వాల్, ఫిబ్రవరి 27 (నినాదం):** మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్గిరి, అల్వాల్ సర్కిళ్లకు చెందిన ప్రాజెక్ట్ ఆఫీసర్లు మల్కాజ్గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎం అంటే మాట్లాడుతూ మర్రి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఎస్హెచ్ జి మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, నూతన రుణాల మంజూరు విధానం, బ్యాంకులతో సమన్వయం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం స్వయం సహాయక సంఘాల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. ఎస్ హెచ్ జి.మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలు అందేలా చూడాలని, బ్యాంకర్లతో సమన్వయం పెంచాలని, అవసరమైతే తానే మధ్యవర్తిత్వం చేసి సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే మరి తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని, మహిళ సాధికారత సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధాకర్, మల్కాజ్గిరి-మౌలాలి-కీసర ప్రాజెక్ట్ ఆఫీసర్ నిరూపమ, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఎస్సీ హెచ్ ఓ అల్వాల్ సర్కిల్ ప్రవీణ్ కుమార్, మల్కాజ్గిరి సర్కిల్ వెంకన్న, మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, మోసిన్ గబ్బర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో మెట్రో డీలక్స్ బస్‌టికెట్లు తగ్గింపు

### మార్చి 1 నుండి మే 31 వరకు అమల్లో ఉంటుంది

### డిపో మేనేజర్ ఆంజనేయులు ప్రకటన



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం) :** ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ అభ్యున్నతి కోసం చేపడుతున్న పలు వినూత్న ప్రయాణికులు ఆకర్షక పథకాలలో భాగంగా మార్చి 1 నుండి మే 31వ తేదీ వరకు గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో మెట్రో డీలక్స్ బస్ టికెట్ ధరలను ఆర్టీసీ యాజమాన్యం తగ్గించినట్లు జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక ఆకర్షనీయమైన పథకంను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సందర్భంగా ఆయన కోరారు. మార్చి ఒకటి నుండి మే 31 వరకు ఆర్టీసీ యాజమాన్యం అందించిన ప్రత్యేక ఆర్టీసీ పరిరక్షణ ప్రత్యేక పథకాలలో ప్రవేశపెట్టిన గ్రేటర్ హైదరాబాద్ జోన్ లోని మెట్రో డీలక్స్ బస్సుల బస్ టికెట్ తగ్గించినందున ప్రయాణికులు మెట్రో డీలక్స్ బస్సులను వినియోగిం చుకోవాలని వివాహాది శుభకార్యాలకు మెట్రో డీలక్స్ బస్సులను వినియోగించేలా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా డీఎం ఆంజనేయులు ప్రయాణికులను కోరారు.

**జీడిమెట్ల డిపోలో ఫిబ్రవరి 28 శనివారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం.** జీడిమెట్ల డిపో పరిధిలో గల ప్రయాణికులకు బస్సుల గురించి, ఆర్టీసీ సేవలు పొందడానికి డయల్ యువర్ డిఎం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. జీడిమెట్ల డిపో పరిధిలోగల ప్రయాణికులకు ఆర్టీసీ బస్సులు, సేవలపై ఫిర్యాదులు ఉన్నచో డిఎం దృష్టికి తీసుకురావడానికి ఉదయం 10గంటల నుండి 11:00 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహించబడునని అవకాశాన్ని జీడిమెట్ల డిపో పరిధిలోని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పరీక్షల దృష్ట్యా చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలి





### కలెక్టర్ పి. ప్రావీణ్య

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 27 (నినాదం) :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో, విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం జిల్లాలోని కంది మండలం,కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (మైనార్టీ )ను, అంగన్‌వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. మొదట పాఠశాలలో తరగతి గదులు, వాష్‌రూములు, ఆవరణ పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని స్పష్టంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్ ప్రావీణ్య, పరీక్షలు దగ్గర పడుతున్నందున సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు.స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయా, సిలబస్ పూర్తి అయ్యిందా అనే అంశాలపై విద్యార్థుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కృషితో ముందుకు సాగితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని ప్రోత్సహించారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతి రోజు శుభ్రత తప్పనిసరిగా ఉండాల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి మౌలిక వసతులు, పిల్లలకు అందిస్తున్న ఆహారం, మెనూ అమలు పరిస్థితులను పరిశీలించారు. చిన్నారులకు పంపిణీ చేసే షూలు అందరికీ చేరాయా? అనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. తరువాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు . గ్రామంలో మంజూరైన ఇండ్ల సంఖ్య, నిర్మాణ దశలు, లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ పరిస్థితులపై ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈలతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ఫోటో కాప్చరింగ్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రం అందజేసిన ఎమ్మెల్యే



**అల్వాల్, ఫిబ్రవరి 27 (నినాదం):** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్థికంగా బలహీన వర్గానికి చెందిన లబ్ధిదారురాలు శ్రీమతి పద్మజకుముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.1,25,000 విలువైన ఎల్ఓసిపత్రాన్ని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు.వెంకటాపురం డివిజన్ హనుమాన్ నగర్‌కు చెందిన పద్మజ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం వారి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని రూ.1,25,000 మంజూరు చేసింది.ఈ కార్యక్రమంలో వెంకటాపురం మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, విజయ్ శేఖర్, నారప్ప తదితరులతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారురాలు కుటుంబ సభ్యులకు ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు వైద్య చికిత్స భారంగా మారకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అవసరమైన సహాయం అందిస్తోందని తెలిపారు. ప్రజల కష్టకాలంలో తన కార్యాలయం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. తమ అత్యవసర పరిస్థితిలో వెంటనే స్పందించి సహాయం అందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం





**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 27, (నినాదం):** సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో జాతీయ సేవా పథకం (చీరా) మరియు మేరా యువ భారత్, సంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ మరియు జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డిలు తెలిపారు. యువతను దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం, సామాజిక సమస్యలపై యువతరంలో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు. ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత ప్రజాస్వామ్యంపై ఎమర్జెన్సీ ప్రభావం అనే అంశంపై యువత తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ, మానవ హక్కుల ప్రాముఖ్యతను వారు విశదీకరించారు. సంగారెడ్డి జిల్లాలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం తొలిసారిగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో విజేతలైన ఐదుగురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని, అక్కడ విజయం సాధించిన వారు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం పొందుతారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతలో 400 మందికి పైగా నమోదు చేసుకోగా, అందులోంచి ఎంపికైన 62 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జడ్జీలుగా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అఖిలేష్ రెడ్డి, లా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ శ్రీలత, యువజన అధికారి శశాంక్, కళాశాల ప్రొఫెసర్ పి. సుజాత వ్యవహరించారు. కార్యక్రమంలో మై భారత్ సంగారెడ్డి అధికారి కిరణ్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ జోష్నా, డాక్టర్ వల్లి సౌభాగ్యం, ఉమామహేశ్వరి, కళాశాల అధ్యాపక బృందం, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కామరాజ్, జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## లార్వెన్ బాడ్మింటన్ అకాడమీని ప్రారంభించిన ఎమ్మెల్యే





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ శ్రీ లక్ష్మీ నగర్ లో కాలనీలో రాహుల్ రెడ్డి, సుభాష్ రెడ్డి, రవీష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన లార్వెన్ బాడ్మింటన్ అకాడమీ ని బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శారీకర దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి కీడ్రలు ఎంతో అవసరమని, ప్రతీ ఒక్కరూ ఏదో ఒక కీడ్ర పట్ల ఆసక్తిని కనబరిచినట్లయితే శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు యాదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల శ్రీను, శ్రీనివాస్, అమృతా, బషీరుద్దీన్, అజయ్, సిద్దు, మన్నె గుణేష్, గుమ్మడి ప్రసాద్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, సిద్ధార్థ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తే ప్రమాదాలను తగ్గించగలం

### ఎస్ఐ సాయి అవినాష్

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 27(నినాదం):** యువతలో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు మల్కాజిగిరి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను పాటించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేరేడ్ మెట్ ఎస్ఐ సాయి అవినాష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీటుబెల్ట్ వినియోగించకపోవడం వంటివని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. యువత బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ ఎం.వేణుగోపాల్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను వివరించి, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని సూచించారు. ప్రమాద సమయంలో ఎలా స్పందించాలి, గాయపడిన వారికి తక్షణ సహాయం ఎలా అందించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులచే రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్ బాబు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకి సంకెళ్లు వేయించిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుంది

- హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ

### మండల అధ్యక్షుడు బంక చందు



**సిద్దిపేట, హుస్నాబాద్ ఫిబ్రవరి 27 (నినాదం):** గౌరవెల్లి ప్రాజెక్టుపై బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కొంతమంది నాయకులు తెలిసి తెలియక కొన్ని విషయాలను మాట్లాడుతున్నారు అని గత ప్రభుత్వంలో గౌరవెల్లి భూ భాధితులను పోలీసులతో కొట్టించిన చరిత్ర రైతులకు సంకెళ్లు వేసిన విషయాన్ని ఇప్పుడు మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు గుర్తుకు తెచ్చుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు అన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మంత్రిగ్రా పొన్నం ప్రభాకర్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని ఆ అభివృద్ధిని చూడలేక ఇలా విమర్శలు చేయాలో తెలియక గౌరవెల్లి ప్రాజెక్టు గురించి మాట్లాడడం తగదని రానున్న రోజుల్లో గౌరవిల్లి ప్రాజెక్టుని పూర్తి చేసి లక్ష ఎకరాలకు నీళ్లు అందించడమే లక్ష్యమని పబ్బం గడుపుకునేందుకే ఈ విమర్శలు బిఆర్ఎస్ నాయకులు చేయడం హాస్యాస్పదమని అప్పుడు బి ఆర్ ఎస్ చేసిన దమనకాండని ఎవరు మర్చిపోరని అనవరసర విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు.

## ప్రపంచ అథ్లెటిక్స్ లెవల్ 2 కోచ్‌గా తిరుమలరావు



**జవహర్ నగర్, ఫిబ్రవరి 27 (నినాదం):** ప్రపంచ అథ్లెటిక్స్ లెవెల్ 2 కోచ్‌గా తిరుమలరావు ఎంపికయ్యాడు. తాజాగా వెలువడిన ఫలితాల్లో ప్రపంచ అథెటిక్స్ లెవెల్ టు అండర్ 18 స్పెషల్ కోచ్ గా అర్హత సాధించాడని శుక్రవారం ఒక ప్రకటనలో తిరుమలరావు తెలిపారు. లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, హై జంప్, పోటీల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో కోచ్ గా శిక్షణ ఇవ్వచ్చునని పేర్కొన్నారు. పేద పిల్లలకు ప్రత్యేకంగా శిక్షణ నిస్తూ జాతీయస్థాయిలో పోటీల్లో పాల్గొనేలా సంసిద్ధం చేస్తున్నానని తెలిపారు. గతంలో జవహర్ నగర్ లోని పలు స్కూళ్లలో విద్యార్థులకు అథ్లెటిక్స్ కోచ్‌గా ప్రత్యేక శిక్షణను ఇచ్చానన్నారు. అథ్లెటిక్స్‌లో పథకాలు సాధించి తెలంగాణకు, భారతదేశానికి పేరు ప్రఖ్యాతులు తేవడమే తమ లక్ష్యమని తిరుమల రావు తెలిపారు.

### రైతుల సమస్యపై స్పందించిన

## వంగ రాజేశ్వర్ రెడ్డి

### కాలువ మరమతులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేత



**సిద్దిపేట, ఫిబ్రవరి 27(నినాదం):** చిన్నకోడూరు మండలంలోని రంగనాయకసాగర్ కాలువ నుండి ఎల్లమ్మ జాలు మీదుగా దేవతల ఒర్రె ద్వారా మేడిపల్లి మంగనోని కుంటకు సాగునీటి కోసం తీసిన కాలువ పనులు మధ్యలో ఆగిపోగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై రైతులు వంగ రాజేశ్వర్ రెడ్డికి తెలుపగా , ఆయన వెంటనే స్పందించి రైతులకు 10,000 రూపాయల ఆర్థిక సహాయం ను పంపారు, సాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు కాలువ మరమ్మత్తులకు సహకరించిన రైతులకు వంగ రాజేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు పిట్టల భీమయ్య, ఊపిరెడ్డి రాజిరెడ్డి, కాశ బోయిన దేవయ్య, బోనాల బాలయ్య, నూనె పోచయ్య, గుమ్మం తిరుపతి, నాయకులు రోహిత్ రెడ్డి, అల్లెపు సందీప్, పడిగే లింగం పాల్గొన్నారు

### ఎల్లకొండలో ఎల్లలు దాటిన

## శివ నామస్మరణ

### కన్నుల పండగగా రథోత్సవం





**వికారాబాద్, ఫిబ్రవరి (నినాదం):** జిల్లాలో తెలంగాణ శ్రీశైలంగా ఖ్యాతి గాంచిన ఎల్లకొండ పై కొలువు దీరిన శివ పార్వతుల బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం తెల్లవారు జామున బ్రహ్మముహూర్తంలో రాథోత్సవం సందర్భంగా భక్తుల జేజేల మధ్య శివనామాస్మరణతో రత చక్రాలు ముందుకు సాగాయి. అడుగడుగునా భక్తుల జాలాభిషేకాలు, ప్రత్యేక పూజలు, చిన్నారారుల మోకారింపులతో రాథోత్సవం కన్నుల పండగగా సాగింది. భజన కీర్తనలతో కళాకారుల విన్యాసాలతో హొట్టహాసంగా గ్రామ వీదులగుండా రతయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో ధర్మ కర్తల మండలి అధ్యక్షుడు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ భరత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు హెల్మెట్ వినియోగించుకోవాలి

**ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అందరి బాధ్యత**

**ముందు జాగ్రత్తతోనే ప్రమాదాల నివారణ సాధ్యం**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వాహన దారులు హెల్మెట్ వినియోగం తప్పని సరి చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం గణపురం పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ భూపాలపల్లి కమిటి, చక్రవర్తి హాస్పిటల్ వరంగల్, శ్రీకాంత్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ హెల్మెట్ దరించకుండా వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలు సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఎన్ని నియమ, నిబంధనలు విధించినా ప్రజలు వాటిని కచ్చితంగా పాటించాల్సిన బాధ్యత ఉందని అపుడే ప్రమాదాలు నివారించగలమని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తో పాటు హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేయాలని పోలీసులకు సూచించారు. ప్రాణం పోయిన తర్వాత బాధపడినా ఉపయోగం లేదని, ముందస్తు జాగ్రత్తలే ప్రాణాలను కాపాడుతాయని తెలిపారు. వాహనం నడిపేవారితో పాటు వెనుక కూర్చునేవారు కూడా విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎక్కడైనా వాహనాలు పట్టుకున్నప్పుడు తన పేరు చెప్పినా విడిచిపెట్టవద్దని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. సింగరేణి, ఎఎంఆర్, జెన్కో, మెగా తదితర సంస్థల ద్వారా మరిన్ని హెల్మెట్లు పంపిణీ చేయాలని కోరారు. చక్రవర్తి హాస్పిటల్ అధినేత డా వరుణ్ రెడ్డి 200 హెల్మెట్స్ వితరణ చేయాలని కోరగా ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేశారు. వ్యాపారవేత్తలు హెల్మెట్స్ వితరణ చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జనవరి మాసం మొత్తం రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించడం అత్యంత ముఖ్యమని, ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్ అనే సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఒక వ్యక్తి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం మొత్తం తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. వేగ నియంత్రణ పాటించాలని, చలానా వేస్తారనే భయంతో కాకుండా ప్రాణ భద్రత కోసం హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆర్డీవో సందాని, డిపిఆర్ఓ శ్రీనివాస్, డీఎస్పీ సంపత్ కుమార్, స్థానిక సర్పంచ్, తెలంగాణ స్టేట్ జర్నలిస్టుల సంఘం నాయకులు, చక్రవర్తి హాస్పిటల్ వైద్యులు తరుణ్ రెడ్డి, శ్రీకాంత్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగింపు



**అమరచింత, ఫిబ్రవరి 27, (నినాదం):** అమరచింత మండల మున్సిపాలిటీ పరిధిలోని దుంపాయి కుంటలో పొదలు పిచ్చి మొక్కలు చెత్త చెదారం ముళ్ళకంచెను తొలగింపు కార్యక్రమాన్ని శుక్రవారము స్థానిక కాంగ్రెస్ నాయకులు సిపిఎం నాయకులు చేపట్టారు.మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు. వాకిటి శ్రీహరి తెలంగాణ రాష్ట్ర మంత్రి పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ. పశుసంవర్ధక శాఖ మత్స్య శాఖ క్రీడలు, యువజన శాఖ. తెలంగాణ రాష్ట్ర టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్. కేశం నాగరాజు గౌడ్ ఆదేశాలను అనుసారంగా దుంపాయి కుంట స్థలంలో ముళ్ళ కంపలు పొదలు పిచ్చి మొక్కలు చెత్తాచెదారాలను అమరచింత కాంగ్రెస్ పార్టీ సిపిఎం పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రకాశం సిపిఎం పార్టీ నాయకులు అజయ్ విజయ్ పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జిగా అశోక్‌కుమార్



**అమరచింత, ఫిబ్రవరి 27, (నినాదం):** బహుజన సమాజ్ పార్టీ అమరచింత, ఆత్మకూరు ఉమ్మడి జిల్లాల ఇన్చార్జిగా అమరచింతకు చెందిన డీలర్ జపాన్‌అశోక్ కుమార్ ఎన్నికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పార్టీ బాధ్యతలను అప్పజెప్పిన బీఎస్పీ వనపర్తి జిల్లా ఇన్చార్జి మాసన్న జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్. ఉమ్మడి మండలాల ప్రజల సమస్యలపై అశోక్ కుమార్ ఇకనుండి పోరాటాలు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా అమరచింత ఆత్మకూరు మండలాలలో బహుజన్ సమాజ్ వాద్ పార్టీ తరపున ప్రజా సమస్యలపై అహర్నిశలు అజ్ఞపాగు అశోక్ కుమార్ బాధ్యతగా పనిచేయాలని వారికి పార్టీ అధిష్టానం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని తెలిపారు. పార్టీ తనకు అప్పజెప్పిన బాధ్యతను నిజాయితీగా నిస్వార్థంగా పనిచేసి ఉమ్మడి మండలాల్లో నెలకొన్న ప్రజల సమస్యలపై సుదీర్ఘ పోరాటాలు చేసి ప్రజా పోరాటాల ధ్యేయంగా పనిచేస్తానని అశోక్ కుమార్ అన్నారు.

## చిరు వ్యాపారులపై కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులు వెంటనే నిలిపివేయాలి

**మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం):** నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రముఖ వ్యాపార కేంద్ర 0 ప్రకాశం బజార్ లో సు దీర్ఘకాలంగా వ్యాపారం చేసు కుంటున్న చిరు వ్యాపారులపట్ల జిల్లా మంత్రితో పాటు అధి కారులు నిర్దాక్షిణ్యంగా వ్యవహరించారని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూ పాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తా రు. శుక్రవారం ఏరియా హాస్పిటల్ బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నిక తర్వాత మరో మాట చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ప్రకాశంబజార్ లో గత వారం ఎటు వంటి ముందస్తు సమా చారం ఇవ్వకుండా డివైడర్లు తొలగించి చిరు వ్యాపారస్తు లను అక్కడ నుండి తొలగించిన విషయంలో గత 30 సం వత్సరాలనుండి పండ్ల వ్యాపారం చేసుకుంటున్న షేక్ అమీ ర్ సాబ్ నిబంధనలకంటే ఎక్కువగా 35 అడుగులు వెనక్కి జరిగి ఉన్న అమీర్ పండ్ల దుకాణాన్ని మున్సిపల్ అ ధికారు లు, పోలీసులు తొలిగిస్తున్న క్రమంలో అడ్డుకోబోయిన అత న్ని నెట్టి వేయడంతో పక్కనే ఉన్న రేకులపై పడి కాలికి తీవ్ర గాయమైందన్నారు. అమీర్ శుక్రవారం ఆసుపత్రి నుండి డి శ్చార్జ్ కావడంతో పరామర్శకు వెళ్ళిన ఆయన మాట్లాడారు.. ఓ వైపు ఇంటిగ్రెటెడ్ మార్కెట్ ప్రారంభించ కుండా, తాత్సర్యం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ప్రకాశం బజారులో నష్టపోయిన చిరువ్యాపారులకు నష్ట పరిహారం ఇచ్చి చిరువ్యాపారులకు శాశ్వత ఏర్పాట్లు చే యాలనీ అధికారులను కోరారు. ఆయన వెంట నగర సంస్థ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మారగోని గణేష్,రావుల శ్రీని వాస రెడ్డి, నాఖ జహంగీర్, ఇర్ఫాన్,మహమ్మద్ అఫ్జల్ ఖాన్, పాషా తదితరులు ఉన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యంతోనే మెరుగైన సేవలు

**ఆరు మాసాలకోసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి**

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రభుత్వ ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సిబ్బందికి ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది నిరంతరం ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తుంటారని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా రక్తపోటు, షుగర్, హీమోగ్లోబిన్, బరువు, తదితర సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షల ద్వారా ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి వచ్చే నెలల్లో స్పెషలిస్ట్ వైద్యులచే మెగా వైద్య క్యాంపు నిర్వహించి వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. సిబ్బంది ప్రతి 6 నెలలకు ఒకసారి తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సిబ్బందే సమర్థవంతమైన పరిపాలనకు బలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టిజిఓ కార్యదర్శి సునీల్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యులు డా మాధుసూదన్, బాబూరావు, డా కుమారస్వామి, ఫణి కుమార్, డా వెంకన్న, సంతోష్, శ్రీనివాసరావు, రాధిక, స్వాతి టీజీఓ ప్రతినిధులు, టీఎన్జీవో అధ్యక్షులు బూరుగు రవి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం అధ్యక్షులు శంకరయ్య, వైద్య బృందం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రాకపోకలు సులభతరమే లక్ష్యం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గ్రామీణ ప్రాంత ప్రజలకు హైదరాబాద్ నగరానికి రాకపోకలు సులభతరం చేయడం లక్ష్యంగా ఈ సర్వీసును ప్రారంభించామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ఘన్‌పూర్ నుండి హైదరాబాద్ వరకు నూతన బస్ సర్వీసును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , జిల్లా ఎస్పీ సంకీర్త్ తో కలిసి ఆయన శుక్రవారం ఘన్పూర్ బస్ స్టాండ్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వైద్య సేవలకు వెళ్లే ప్రజలు తదితరులకు ఈ సర్వీసు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రవాణా సౌకర్యాలను విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో రవాణా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ ప్రయాణికులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. బస్ స్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన బుర్ర కొమురయ్య గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ శుక్రవారం శాలువ, బొకే తో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మున్సిపల్ 22 వవార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన బుర్ర రమాదేవి -సదానందం గౌడ్ దంపతులకు మోకుదెబ్బ రమేష్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా నాయకులు ఎరుకొండ ప్రకాష్ గౌడ్, బాలగోని రమేష్ గౌడ్,పెరుమాండ్ల తిరుపతి గౌడ్,నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్,జక్కి దేవేందర్ గౌడ్, అనంతుల వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దేశ్య పూర్వకంగానే రీ పోస్టుమార్టం ఆలస్యం

**ఎస్సీ కమిషన్ నోటీసులు ఇచ్చేదాకా**

**కదలని పోలీసు యంత్రాంగం**

**పూర్తి న్యాయం జరిగేంత వరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**



**కోదాడ, ఫిబ్రవరి 27 (నినాదం):** పోలీసులు ఉద్దేశపూర్వకంగానే కర్ల రాజేష్ మృతదేహానికి రి పోస్టుమార్టం చేసేందుకు ఆలస్యం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మండిపడ్డారు.. శుక్రవారం కోదాడ పట్టణంలో ఎయిమ్స్ వైద్యులచే రాజేష్ మృతదేహానికి రి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాజేష్ మరణించిన వారం రోజులు లోపే రీపోస్టు మార్టం చేసినట్లయితే మృతికి గల కారణాలు స్పష్టంగా తెలిసేవని పేర్కొన్నారు. కాలం గడిచే కొద్దీ మృతదేహం కుళ్ళిపోయి ఒంటిపై ఉన్న గాయాలు కనపడకుండా పోతాయని దురుద్దేశంతోనే 100 రోజులపాటు కాలయాపన చేశారని విమర్శించారు.. జాతీయ ఎస్సీ కమిషన్ వంద రోజుల క్రితమే రీపోస్టుమార్టం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పోలీసు యంత్రాంగం బేకాతరు చేయడం వెనక కుట్ర దాగి ఉందన్నారు.. కమిషన్ నోటీసులు ఇవ్వడంతో ఇప్పుడు పోలీసులు హడావిడిగా పోస్టుమార్టం నిర్వహించారని, ఇప్పటివరకు ఎందుకు మౌనంగా ఉన్నారో పోలీసులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.... నిందితులకు కొమ్ము కాయడానికే నని దుయ్యబట్టారు.. పోలీసు అధికారుల కుట్రలు బహిర్గతం చేస్తామని, నివేదికలో కేవలం వాస్తవాలు మాత్రమే స్పష్టీకరించాలని , దానిని కూడా ప్రభావితం చేసేందుకు చూస్తే మాత్రం అన్ని ఆధారాలతో వారి కుట్రను బట్టబయలు చేస్తామని హెచ్చరించారు.... బీబీనగర్ ఎయిమ్స్ వైద్యులు అందించే నివేదికను బట్టి తమ కార్యాచరణ ఉంటుందన్నారు.. రాజేష్ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం ఆగదు అన్నారు.. వారానికి రెండు విడతలు కోదాడ హుజూర్నగర్ కు కలియతిరిగే భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కు రాజేష్ కుటుంబాన్ని పరామర్శించే తీరిక లేకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం వ్యక్తం చేస్తూ చిలుకూరు ఎస్సై సురేష్ ని కాపాడేందుకేనన్నారు ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఏపూరి రాజు కొండపల్లి ఆంజనేయులు నరేష్ మాదిగ ముఖ్య నాయకులు ఉన్నారు.

# భద్రాద్రి రాముడు కల్యాణ తలంబ్రాలు.. ఆర్టీసీ ద్వారా మీ ఇంటి వద్దకే..

**నల్లగొండ ఆర్ఎం జానిరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి 27 (నినాదం):** ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా భద్రాచలం సీతారాముల కల్యాణ తలంబ్రాలు బుక్ చేసుకోవ చ్చని ఆర్ఎం కె జానీ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆర్టీసీ లాజిస్టిక్ రూపొందించిన గోడపత్రికను ఇతర అధికారులతో కలిసి ఆర్ఎం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెల 27న భద్రాచలంలో సీతారాముల కల్యాణం నేపథ్యంలో, ఏప్రిల్ 31వ తేదీ వరకు ఆర్టీసీ లాజిస్టిక్ బుకింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, సీతారాముల తలంబ్రాలు కావాల్సిన భక్తులు రూపాయలు 151 చెల్లించి ప్యాకెట్ బుక్ చేసుకోవచ్చున్నారు. వివరాలకు, సూర్యాపేట/యాదగిరిగుట్ట డిపో పరిధిలోని భక్తులు 9154298695, మిర్యాలగూడ/కోదాడ డిపో పరిధిలోని భక్తులు 9154298693, దేవరకొండ/నల్గొండ డిపోల పరిధిలోని భక్తులు 9154298694 మరియు రీజియన్ పరిధిలో 9154298690 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు. ఆర్టీసీ , డిప్యూటీ ఆర్ఎంలు సుచరిత , భీంరెడ్డి , డీఎం లు , రాంమోహన్ రెడ్డి , రమణ , మురళి కృష్ణ , సునీత , విజయకుమారి , శ్రీనివాస్ రావ్ , లాజిస్టిక్ ఏటీఎం బద్రినారా యణ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కమిటీ నియామకం



**కోదాడ, ఫిబ్రవరి 27 (నినాదం):** అనంతగిరి మండలంఖానాపురం అంగనవాడి కేంద్రం ఆరోగ్యలక్ష్మి మానిటరింగ్ సపోర్ట్ కమిటీ(గూామీజ) ఎన్నికయింది. చైర్మన్గా సర్పంచ్ లాజర్, కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్ దేవేంద్ర ను ఎన్నుకున్నారు. సభ్యులుగా ఆశా వర్కర్, స్కూల్ టీచర్, స్వయం సహాయక సంఘం సభ్యులను ఎన్నుకున్నారు. గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం అందించడమే ఈ కమిటీ ప్రధాన బాధ్యతని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్, మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్, వార్డు మెంబర్లు, గాదె కల్పన శివ, సూరయ్య,శ్రావణి నాగేంద్రబాబు, మాధవి గోపి, మురళి, కట్ల గోపి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ భవన నిర్మాణానికి సర్పంచ్ శంకుస్థాపన



**మునుగోడు, ఫిబ్రవరి 27 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడ మండలం.రాంరెడ్డిపల్లి గ్రామంలో, అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శుక్రవారం ఘనంగా శంకుస్థాపన చేశారు సర్పంచ్ లపంగి నరసింహ అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామంలోని చిన్నారులకు, గర్భిణులకు మెరుగైన వసతులు కల్పించడమే కోసం ఈ నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. ఉపాధి హామీ పథకం నిధుల నుంచి సుమారు 12 లక్షల రూపాయల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. సొంత భవనం అందుబాటులోకి రావడం ద్వారా అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ మరింత సులభతరం కావడమే కాకుండా, చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లపంగి నర్సింహా,మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, ఉప సర్పంచ్ పొగాకు పెద్ద సైదులు, ఐసీడీఎస్ సూపర్వైజర్ యశోద, అంగన్వాడి టీచర్ రంగినేని శారద, పంచాయతీ కార్యదర్శి నజీర, వెన్నమనేని సుధాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కారింగు నర్సింహా, మాజీ ఎంపీపీ పాముల యాదయ్య, మాజీ సర్పంచ్ నక్క వెంకటయ్య, వార్డు మెంబర్లు లపంగి మహేందర్, ఎరుకల నిరంజన్, కొత్త లింగస్వామి, వల్లపు హైమా భాస్కర్, భీమనగోని మల్లమ్మ యాదయ్య, పంతులు ఉప్పు శివకోటి, బండి హనుమంతు, రావుల రాములు, సిరుపంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు.. పరీక్షా సామాగ్రి పంపిణీ



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 (నినాదం):** మార్చి 14 నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షల దృష్ట్యా గ్రామ యువకుడు నారా బత్తుల ఉదయ్ తండ్రి జనార్ధన చారి జ్ఞాపకార్థం మిర్యాలగూడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెం లో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. ప్రధానమంత్రి పోషణ్ అభియాన్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్నిఅందజేయాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన తిథి భోజనం కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ తిథి భోజనాన్ని నారాబత్తుల ఉదయ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బిక్షపతి మాట్లాడుతూ దాతల సహకారాన్ని వినియోగించుకొని విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికిచేరుకోవాలన్నారు. విద్యార్థులకు సహకరించిననారాబత్తుల ఉదయ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, చౌగాని బిక్షం, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, ఎడవల్లి దామోదర్ రెడ్డి, పోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి,టి శ్రీనివాసరెడ్డి, ధీరావత్ జల్ రామ్, యన్. చంద్రకళ, రేణుక గ్రామ యువకులు లక్ష్మయ్య, క్రాంతి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**గ్రామాభివృద్ధే తమ లక్ష్యం : సర్పంచ్**





**మునుగోడు, ఫిబ్రవరి 27 (నినాదం):** మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని 4 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ,4 వ వార్డు సభ్యులు బాలకృష్ణ, పంచాయితీ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి చాపల సీన్ 9వ వార్డు సభ్యులు పందుల రంజిత్ కుమార్ లతో కలిసి శుక్రవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి, ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ పాలకూరి రమాదేవి మాట్లాడుతూ, గ్రామ అభివృద్దే మా ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, మునుగోడు గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎండి అన్వర్, పరమేశ్,కట్ట రాజు, పందుల నరసింహ,దుబ్బ ప్రభాకర్ ,జంగం యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## 5న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్

**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం) :** నేడు జరగనున్న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం మార్చి 5వ తేదీన నిర్వహించనున్నట్లు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేషులు ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా, మేరా యువభారత్ కేంద్ర ప్రభుత్వ యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. మార్చి 4 తేదీ వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మధుసూదన్‌ను 8019 412914 సంప్రదించాలని కోరారు.

# సమన్వయంతో పనిచేస్తే జిల్లా అన్నిరంగాల్లో ముందుంటుంది

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 27( నినాదం) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, ఫార్మర్ రిజిస్ట్రేషన్, గట్టు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ తో పాటు మన జోగులాంబ గద్వాల జిల్లా అన్ని రంగాల్లో ముందుండాలంటే సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో శుక్రవారం పలువురు జిల్లా అధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులతో ఆయా శాఖల పనితీరుపై కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ జిల్లాలో చాలా వెనుకబడిందని, మ్యాపింగ్ వేగవంతం చేసేలా సంబంధిత బిఎల్వోలకు లక్ష్యాలను నిర్దేశించి ముందుకెళ్లాలన్నారు. తహసిల్దార్ లు మండల స్థాయిలో సంబంధిత అధికారులతో తరచూ సమన్వయ సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం కావడానికి కృషి చేయాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నుంచి అర్హులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించేందుకు విద్య, రెవిన్యూ శాఖల అధికారులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. రైతుల సంక్షేమానికి ఉద్దేశించిన ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ పూర్తి చేసేందుకు తద్వారా రైతులందరికీ కామన్ రిజిస్ట్రేషన్ ఐడి ఇచ్చేందుకు మండల వ్యవసాయ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అవసరమైతే ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల సహకారం తీసుకొని ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేయాలన్నారు. గట్టు ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో నిర్దేశించిన 39 పారామీటర్స్ లో మెరుగుపడాలంటే మండల స్థాయిలోని ఆయా శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి బుధవారం మండల స్థాయిలో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించుకుని దేశంలోనే ఆదర్శవంతమైన బ్లాక్ గా గట్టు మండలానికి పేరొచ్చేలా సంబంధిత అధికారులు అందరూ నిబద్ధతతో కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తాను ఇదివరకు పనిచేసిన జనగామ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని, జోగులాంబ గద్వాల జిల్లా కూడా మంచి స్థానంలో ఉండేలా పనిచేయాలని ఆదేశించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలంటే ప్రతి ఒక్క అధికారి చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

# అభివృద్ధే లక్ష్యంగా ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలి

**అర్బన్ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే ధన్ పాల్ సమీక్షా సమావేశం**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం) :** నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.నియోజకవర్గంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం సమయపాలనతో, నాణ్యతతో పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనుల స్థితి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మరమ్మతులు, ఇందిరమ్మ ఇళ్లకు నిధుల విడుదల, వీధి దీపాల నిర్వహణ, దెబ్బతిన్న రోడ్ల ప్యాచ్ వర్కులు, రూ.5 కోట్ల ప్రత్యేక నిధుల వినియోగం, రూ.32 కోట్ల యు ఐ డి ఎఫ్ జంక్షన్ అభివృద్ధి పనులపై వివరాలు తీసుకున్నారు. ఆస్తి పన్నుల వసూళ్లలో వేగం పెంచాలని సూచించారు. టి యు ఎఫ్ ఐ డి సి ఫేజ్-1 పనుల పూర్తి స్థితి, సోనీ ఫంక్షన్ హాల్ సమీప వంతెన, కళాభవన్ నిర్మాణం, అర్సపల్లి ఆర్‌ఓబి పురోగతిపై నివేదికలు సమర్పించగా, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అమృత్ 2.0 కింద యు జి డి పనులు, నీటి సరఫరా, టి యు ఎఫ్ ఐ డి సి ఫేజ్-2 (రూ.60 కోట్లు), ప్రగతి నగర్ శ్మశాన వాటిక, రామర్తి చెరువు సుందరీకరణ పనులపై సమీక్షించారు. దీంతో కలెక్టర్ స్పందించి అభివృద్ధి విషయంలో అర్బన్ నియోజకవర్గంలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులతో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ పనులు ఎలా జరుగుతున్నాయో అవసరమైతే క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలిస్తానని ఎమ్మెల్యేకి కలెక్టర్ చెప్పారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరా అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పూలంగ్ వాగు ఆక్రమణలు తొలగింపు, నగరం కాలువ మరమ్మతులు, బొడ్డెమ్మ చెరువు సమస్యల పరిష్కారం, ఐదు ఇంటర్నల్ పార్కుల నిర్మాణ పురోగతిపై చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణం, ప్రధానమంత్రి శ్రీనిధి నిధుల వినియోగం, తల్లి-శిశు సంక్షేమ ఆసుపత్రి, బస్తీ దవాఖానాల పనితీరు, ఎన్ హెచ్ ఎం నిధుల వినియోగం, అక్రమ వైద్యులపై చర్యలపై నివేదికలు సమర్పించబడ్డాయన్నారు. ట్రాఫిక్ పోలీస్, ఉపాధి శాఖ రంజాన్ పండగ సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ, ట్రాఫిక్ సిగ్నల్స్ పనితీరు, రోడ్డు ఆక్రమణలపై చర్యలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, వికలాంగులకు ఉద్యోగ అవకాశాలపై చర్చించారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సంక్షేమ శాఖ ఆసుపత్రిలో మరమ్మతులు, సిబ్బంది అందుబాటు, వేసవి ప్రత్యేక చర్యలు, వికలాంగులకు సహాయక పరికరాల పంపిణీ, వృద్ధులు, పిల్లల సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించారు. ఇందూరు అర్బన్ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్నపనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలన్నారు. నిధుల వినియోగంపై పారదర్శకత వహించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వేసవి కాలం వస్తున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీరు విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేసారు. ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి శాఖ వారానికి ఒకసారి అభివృద్ధి పురోగతి నివేదిక సమర్పించాలన్నారు.

# విద్యా సంస్థలను నిర్వీర్యం చేయడమే ప్రభుత్వ లక్ష్యమా..?





**మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించడం అవివేకం**

**విద్యాశాఖ మంత్రికి సమస్యను ఫోన్ ద్వారా వివరించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం) :** విద్యా సంస్థలను నిర్వీర్యం చేయడమే ప్రభుత్వ లక్ష్యమా.. మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించడం అవివేకమని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో ఉన్న మెడికల్ కళాశాలను సందర్శించి విద్యార్థులను కలసి కళాశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ కోసం 8 ఎకరాల స్థలం కేటాయించడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అత్యంత ఉన్నత ప్రమాణాలతో మెడికల్ కళాశాల ఉండాలని, భావి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉండాలని మెడికల్, ప్యారా మెడికల్, హాస్టల్, రీసర్చ్ సెంటర్, వసతిని దృష్టిలో ఉంచుకొని 50 ఎకరాలతో సువిశాలమైన మెడికల్ కళాశాల ఆవరణ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇందులో నర్సింగ్ కాలేజ్ పూర్తి అయి అందులో ప్రస్తుతం మెడికల్ కళాశాల కొనసాగిస్తున్నారని, అదేవిధంగా మెడికల్ కళాశాల అన్ని హంగులతో రూపుదిద్దుకుంటున్నదని అన్నారు. విద్య, వైద్యం సామాన్యులకు అందాలన్న లక్ష్యంతో కెసిఆర్ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. 2021లో 7 మెడికల్ కళాశాలలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో వనపర్తి కూడా ఉందన్నారు. ప్రభుత్వం అనాలోచిత చర్యలతో మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ కోసం 8 ఎకరాలు కేటాయించడం అనైతిక చర్య అని ఆయన దుయ్యబట్టారు.రాబోవు రోజుల్లో మెడికల్ కళాశాలకు అనేక మౌలిక వసతుల కోసం స్థలం అవసరమని, ప్రభుత్వం పునః పరిశీలించి యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలమును ఉపసంహరించుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు అనేకం ఉన్నాయని, వాటిలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించాలని మాకు ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు. జిల్లా పరిధిలోని నాగవరం శివారులో గతంలో 30 ఎకరాల్లో బిసి గురుకుల వ్యవసాయ డిగ్రీ కళాశాలకు శంకుస్థాపన చేశామని, అక్కడ నిర్మాణం పనులు ఈ ప్రభుత్వం చేపట్టలేదని, ఆ స్థలంలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేయవచ్చని ఆయన గుర్తు చేశారు. సంప్రదింపులు, చర్చలు లేకుండా ఏకపక్షంగా కేటాయించడం పద్ధతి కాదని అన్నారు. మెడికల్ కాలేజీలు వెలువడే వ్యర్థాలు డిస్పోజల్ మేనేజ్మెంట్ ద్వారా దూరం చేయడం జరుగుతుందని, అటువంటి ఆవరణలో స్కూల్ ఏర్పాటు చేయడం విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటం అడటమేనని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించడాన్ని వ్యతిరేకిస్తూ ఇక్కడి పరిస్థితులను వివరిస్తూ లేఖా వ్రాసి పంపుతున్నట్లు చెప్పారు. అక్కడి నుండే స్వయంగా నిరంజన్ రెడ్డి మంత్రి దామోదర రాజ నర్సింహకు ఫోన్ చేసి యంగ్ ఇండియా స్కూలుకు కేటాయించిన స్థలంపై పునఃపరిశీలన చేయాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ స్థలాలు అనేకం ఉన్నాయని ఒకవేళ ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేకుంటే నా సొంత స్థలం ఇవ్వడానికి సిద్ధమని చెప్పారు. మెడికల్ కళాశాల ఆవరణలో ఎటువంటి ఇతర నిర్మాణాలకు పూనుకోవద్దని, ఇది భవిష్యత్ తరాలకు, ప్రజాహితానికి ముప్పు వాటిల్లుతుందని నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తమ హయాంలోనే మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల తీసుకురావడం వల్లే విద్యార్థులు నన్ను కలిశారని, దీన్ని రాజకీయం చేయడం న్యాయం కాదన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, గంధం బాలపీర్, గంధం పరంజ్యోతి, ధర్మా నాయక్, కౌన్సిలర్స్ మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, హరిబాబు, బండారు కృష్ణ, దేవర్ల నరసింహ, రవి ప్రకాష్ రెడ్డి, బాబు నాయక్, డ్యానియల్, హేమంత్ ముదిరాజ్, వెంకట్ సాగర్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, మంద రాము, బొబ్బిలి ప్రేమ్ కుమార్, పెద్ద ముక్కల రవి, ముద్దు సార్, తేజారెడ్డి, మర్రికుంట శ్రీను, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం టెలి మానస్ సేవలు


**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి : ఉమా గౌరీ**



**మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 27 (నినాదం):** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలో కొనసాగుతున్న పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని టెలిమానస్ సేవలను విస్తృతంగా అందుబాటులో ఉంచామని జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ ప్రకటించింది. పరీక్షల ఒత్తిడి, ఆందోళన, భయం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న విద్యార్థులు ఉచితంగా 14416 లేదా 1-800-891-4416 హెల్ప్‌లైన్ నంబర్లకు కాల్ చేసి నిపుణులైన కౌన్సిలర్ల సలహాలు పొందవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి పరీక్షా కేంద్రంలో టెలిమానస్ పోస్టర్లు ప్రదర్శించబడుతున్నాయి అని తెలిపారు. అవసరమైతే ప్రత్యక్ష మానసిక ఆరోగ్య సేవలకు రిఫర్ చేసే సదుపాయం కూడా కల్పించబడింది.పరీక్షల అనంతరం ఫలితాల సమయంలో కూడా విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున టెలిమానస్ సేవలు నిరంతరంకొనసాగుతాయని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని డాక్టర్ సి. ఉమా గౌరి, జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి, సూచించారు.

N NADAM CINEMA

# ప్రాణస్నేహితులిద్దరూ వివాహంతో ఒక్కటయ్యారు



**కళ్యాణి ప్రియదర్శన్ పోస్ట్**



క్యూట్ కపుల్ విజయ్ దేవర కొండ- రష్మిక మందన్నా వివాహ బంధంతో ఒక్కటైన విష యం తెలిసిందే. పెళ్లి అనంతరం విజయ్ రష్మిక తమ వివాహ వేడుక ఫోటోలను సోషల్ మీడియా ద్వా రా అభిమానులతో పంచుకున్నారు. దీంతో 'విరోష్' జంటకు అభిమానుల నుంచి శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది. ఇదిలా ఉండగా, రష్మికకు స్నేహితురా లైన కళ్యాణి ప్రియదర్శన్ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. విజయ్-రష్మికల పెళ్లి ఫోటోను షేర్ చేస్తూ ఆమె భావోద్వేగంగా రాసుకొచ్చారు. అత్యంత దయగల అమ్మాయి తన ప్రాణ స్నేహితుడిని వివాహం చేసుకోవడం నేను చూశాను. ఆమె అతడి వైపు అడుగులు వేస్తూ వస్తున్నప్పుడు ఇద్దరి కళ్లలో కనిపించిన ఆనందభాష్పాలు వారి ప్రేమకు గుర్తులుగా మారాయి అంటూ పేర్కొన్నారు. అలాగే, ఆమె ప్రతి అడుగు ఎన్నో భావోద్వేగ క్షణాలను మోసుకువస్తున్నట్టుగా అనిపించింది. వారి మౌనమే ప్రతిదానికి సమాధానంగా నిలిచింది. స్నేహంగా మొదలై ప్రేమగా మారిన ఈ జంటను ఇలా చూడటం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. వీరికి ఇది మరో అందమైన ప్రారంభం అని కళ్యాణి తన పోస్ట్‌లో తెలిపారు. కళ్యాణి ప్రియదర్శన్ చేసిన ఈ ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. అభిమానులు ఆమె పోస్ట్‌ని షేర్ చేస్తూ, నూతన దంపతులకు మరోసారి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలలో కలిసి నటించిన ఈ జంట ఇప్పుడు భార్య భర్తలుగా మారారు. స్నేహం ప్రేమగా మారి ఇప్పుడు వివాహ బంధంతో ఒకటవ్వడం అభిమానులను ఆనందంలో ముంచెత్తుతోంది.

# దీపిక అవకాశాలు చేజార్జుకుంటోందా..



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెళి ఇటీవల వరుస వార్తలతో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారుతున్నారు. ఆమె కండీషన్స్ కారణంగా ఇప్పటికే ఒప్పుకున్న ప్రాజెక్టులు చేజారిపోతున్నాయనే ప్రచారం గత కొద్ది రోజులుగా నడుస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న స్పిరిట్, కల్కి 2 చిత్రాల నుంచి ఆమె బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మరో హాలీవుడ్ అవకాశం కూడా చేజారిందనే టాక్ వినిపిస్తోంది. హాలీవుడ్‌లో పాపులర్ సిరీస్‌గా రూపొందిన ది వైట్ లోటస్ నాలుగవ సీజన్ కోసం దీపికా పదుకొనే పేరును మేకర్స్ పరిశీలించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గ్లోబల్ రీచ్ ఉన్న ఈ సిరీస్‌లో నటించే అవకాశం దక్కింది అంటే అంతర్జాతీయంగా మంచి గుర్తింపు దక్కే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మేకర్స్ ఆమెను ఆడిషన్‌కు రావాలని కోరినట్లు సమాచారం. కానీ, తాను ఆడిషన్‌కు హాజరు కాలేనని దీపికా స్పష్టం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఆమె స్థానంలో మరో నటిని ఎంపిక చేసుకునే దిశగా 'ది వైట్ లోటస్' టీమ్ ముందుకు సాగిందని తెలుస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ సిరీస్‌లో నటించే అవకాశం కోల్పోయిందనే వార్తలతో దీపికా అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని పెద్ద ప్రాజెక్టుల నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో, హాలీవుడ్ కమ్‌బ్యాక్‌కు ఇది మంచి అవకాశంలా భావించకుండా ఇలా ఎందుకు బయటకు వచ్చిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



# రీఎంట్రీ ఇచ్చిన బంగారం బ్యూటీ

తెలుగులో పెద్దగా సినిమాలు చేయకపోయినా నటించిన తక్కువ సినిమాలతోనే మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో మీరా చోప్రా ఒకరు. ఈ ముద్దుగుమ్మ 'వాన' అనే సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. వరుస విజయాలతో ఫుల్ జోష్‌లో కెరీర్‌ను కొనసాగిస్తున్న సమయంలో ఎం. ఎస్. రాజు నిర్మించిన చిత్రం కావడంతో 'వాన' మూవీపై ప్రేక్షకులు మంచి అంచనాలు పెట్టుకున్నారు. భారీ అంచనాల నడుమ విడుదల అయిన ఈ చిత్రం ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. కానీ ఈ సినిమాలోని మీరా చోప్రా నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. దాంతో ఆ వెంటనే ఈమెకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా రూపొందిన 'బంగారం' చిత్రంలో అవకాశం వచ్చింది. ఈ ముద్దుగుమ్మ బ్యాడ్ లక్, ఈ సినిమా కూడా ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. ఆ తర్వాత ఈమెకు తెలుగులో అవకాశాలు రాలేదు. కానీ ఈమె వేరే భాషల సినిమాల్లో నటిస్తూ చాలా కాలం మంచి దశలోనే కెరీర్‌ను కొనసాగించింది. కానీ గత కొన్నేళ్లుగా ఈమె ఏ సినిమాలో నటించడం లేదు. ప్రస్తుతం ఈమె వయసు 42 సంవత్సరాలు. ఈ వయసులో ఈమె మళ్లీ సినీ పరిశ్రమలోకి రీ ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈమె నటిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వలేదు, నిర్మాతగా ఇచ్చింది. విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి ప్రధాన పాత్రల్లో నటించిన 'గాంధీ టాక్స్' అనే తమిళ చిత్రాన్ని నటి మీరా చోప్రా నిర్మించారు. ఈ సినిమా జనవరి 30వ తేదీన విడుదల అయింది. ఈమె సినిమాల్లో కూడా నటించడానికి ఆసక్తిగా వార్తలు వస్తున్నాయి.

## ఉదయపూర్ ఎయిర్‌పోర్టులో
# కొత్త జంట సందడి



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అత్యంత వైభవంగా వీరి వివాహం జరిగింది. అయితే పెళ్లయిన మరుసటి రోజు ఈ నూతన వధూవరులు ఉదయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమవడంతో అక్కడ ఒక్కసారిగా సందడి నెలకొంది. కొత్త పెళ్లికూతురు రష్మిక ఎరుపు రంగు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోగా, విజయ్ స్టైలిష్ ఇండో-వెస్ట్రన్ అవుట్‌ఫిట్‌లో రాజసం ఉట్టిపడేలా కనిపించారు. తమ అభిమాన జంటను చూడటానికి ఎయిర్‌పోర్ట్‌కు భారీగా చేరుకున్న అభిమానులకు విజయ్, రష్మిక చిరునవ్వుతో అభివాదం చేస్తూ, ఫ్లయింగ్ కిసెస్ ఇస్తూ ఉత్సాహపరిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వీరు నేరుగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని, కేంద్రమంత్రి అమిత్ షాను కలిశారు.

# చీరకట్టులో కుందనపు బొమ్మలా మెరిసిపోతున్న శ్రీదేవి



నటించిన మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని, గుర్తింపును దక్కించుకున్న అతికొద్ది మంది నటీమణులలో శ్రీదేవి ఒకరు. ఈమె నాని నిర్మించిన 'కోర్టు' అనే చిత్రం ద్వారా వెండితెరకు పరిచయం అయింది. ఈ సినిమా మంచి విజయం సాధించడం, ఇందులో శ్రీదేవి తన నటనతో ప్రేక్షకులను ఆకట్టు కోవడంతో ఈమెకు మంచి గుర్తింపు వచ్చింది. తాజాగా ఈమె 'బ్యాండ్ మేళం' అనే సినిమాలో హీరోయిన్గా నటించింది. ఈ చిత్రాన్ని మార్చి 13వ తేదీన విడుదల చేయనున్నారు. ఇందులో 'కోర్టు' సినిమాలో నటించిన హర్ష హీరోగా నటించాడు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడడంతో ఈ ముద్దుగుమ్మ పెద్ద ఎత్తున ప్రమోషన్లను నిర్వహిస్తుంది. ఇప్పటికే ఇందులో నుండి కొన్ని ప్రచార చిత్రాలను విడుదల చేశారు. అవి ప్రేక్షకులను బాగానే ఆకట్టుకున్నాయి. రెండు పాటలను విడుదల చేయగా అవి కూడా పాపులర్ అయ్యాయి. 'బ్యాండ్ మేళం' కూడా మంచి విజయం సాధిస్తే ఈ యంగ్ హీరోయిన్ క్రేజ్ మరింత పెరిగే అవకాశం ఉంది. శ్రీదేవి సినిమా షూటింగ్లతో ఫుల్ బిజీగా ఉన్నా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్గా ఉంటూ వస్తుంది. దానితో ఈమెకు సోషల్ మీడియాలో కూడా చాలామంది ఫాలోవర్స్ ఉన్నారు. ఈ యువ నటికి సంబంధించిన ఫోటోలు వైరల్గా మారాయి.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787